# తొలి వెలుగు

ఆదివారం, 05 డిసెంబర్ 2021

www.tolivelugu.com

హైదరాబాద్

తెలుగు డిజిటల్ న్యూస్‌పేపర్ (కాంప్లిమెంటరీ కాపీ)


## అగ్రరాజ్యం..హై అలర్ట్!



వాషింగ్టన్, తొలివెలుగు: ఒమిక్రాన్ వ్యాప్తితో ప్రపంచ దేశాలుఅన్ని అప్రమత్తం అవుతున్నాయి. కరోనా కట్టడికి శతవిధాల ప్రయత్నాలు చేస్తున్నాయి. ఆ మేరకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. విదేశాల నుంచి తిరిగివచ్చే అమెరికన్లకు ఇబ్బందులున్నప్పటికీ.. వారం రోజుల్లో ఈ కొత్త నిబంధనలు అమలు చేయక తప్పదని తెలిపారు. అమెరికా రావడానికి ఒక్కరోజు ముందు చేయించున్న కొవిడ్ పరీక్షల రిపోర్ట్‌నే పరిగణనలోకి తీసుకుంటారు. నెగెటివ్ సర్టిఫికెట్ కచ్చితంగా ఉండాలి. నెగెటివ్ వచ్చినప్పటికి కొద్ది రోజులు క్వారంటైన్లో ఉండక తప్పదు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఆకాశంలో.. అదేంటి?



చండీగఢ్,తొలివెలుగు: పంజాబ్‌లోని పఠాన్ కోట్లో ఆకాశంలో వింత కాంతులు కనిపించాయి. వాటిని చూసిన స్థానికులు ఆశ్చర్యంతో కూడిన భయానికి లోనయ్యారు. దాదాపు ఐదు నిమిషాలపాటు ఆకాశంలో ఒక వరుసలో వెలుగులు కనిపించాయి. అయితే.. అది ఉపగ్రహమని రక్షణ శాక వర్గాలు ప్రకటన విడుదల చేశాయి. నిజానికి ఇలాంటివి జరగడం ఇది తొలిసారేం కాదు. గతంలోచాలాసార్లుగగనంలోలైట్ల వెలుగులు కనిపించిన సందర్భాలు ఉన్నాయి.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/



కొణిజేటి రోశయ్య నాకు చిరకాల మిత్రులు. విషయ పరిజ్ఞానంతో కూడిన వారి అనుభవం కీలక సమయాల్లో రాష్ట్రానికి దిశానిర్దేశం చేసింది. ఓర్పు, నేర్పు కలిగిన మంచి వ్యక్తిగా ఆయన అందరి అభిమానాన్ని చూరగొన్నారు.

– వెంకయ్య నాయుడు, ఉపరాష్ట్రపతి



రోశయ్య, నేను ఒకేసారి సీఎంలుగా పనిచేశాం. తమిళనాడు గవర్నర్‌గా పనిచేసినప్పుడు ఆయనతో అనుబంధం ఉంది. ఆయన సేవలు మరువలేనివి. కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి

– నరేంద్ర మోడీ, ప్రధాని



ఆర్థిక శాఖ మంత్రిగా పలు పదవులకు వన్నె తెచ్చారురోశయ్య. సౌమ్యుడిగా, సహన శీలిగా, రాజకీయాల్లో తనదైన శైలిని ప్రదర్శించారు. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా

– కేసీఆర్, తెలంగాణ సీఎం



పెద్దలు రోశయ్య మరణవార్త నన్ను ఎంతగానో బాధించింది. సుదీర్ఘ రాజకీయ జీవితంలో పలు పదవులను అలంకరించిన రోశయ్య మృతి తెలుగు రాష్ట్రాలకు తీరని లోటు.

– జగన్, ఏపీ సీఎం



జీవించినంత కాలం కాంగ్రెస్ సిద్ధాంతాలే శ్వాసగా, ధ్యాసగా పని చేసిన రోశయ్య మరణం నన్ను తీవ్రంగా కలచివేసింది. రాజకీయాలలో విలువలు,నిబద్ధతకుఆయనమారుపేరు. పార్టీలతో సంబంధం లేకుండా ప్రజా సమస్యలపై మాట్లాడే విషయంలో ఆయన నాకు సలహాలు, సూచనలు ఇచ్చి ప్రోత్సహించేవారు

– రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్



రోశయ్య పరిపాలనాదక్షుడిగా, ఆర్థిక నిపుణుడిగా పేరు ప్రఖ్యాతులు గడించారు. విద్యార్థి నాయకుడి నుంచి గవర్నర్ స్థాయికి అంచలంచెలుగా ఎదిగారు. వివాదరహితుడిగా నిలిచారు.

– చంద్రబాబు, టీడీపీ అధ్యక్షుడు

# ఇక సెలవు!

## ఇట్లు మీ విధేయుడు



మాటల చమత్కారి.. ఆదర్శవాది

ఆర్థిక చాణక్యుడు.. గొప్ప రాజనీతిజ్ఞుడు

తెలుగు రాజకీయాల్లో అజాత శత్రువు

ఎవరు సీఎం అయినా.. ప్రభుత్వంలో నెంబర్-2

విద్యార్థి నాయకుడి నుంచి గవర్నర్ దాకా..

ఆయన మార్క్ ప్రస్ఫుటం

హైదరాబాద్, తొలివెలుగు:

రాజకీయ భీష్ముడు.. ఆర్థిక చాణక్యుడు.. మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య కన్నుమూశారు. పల్స్ పడిపోవడంతో ఆయన్నుఆసుపత్రికి తీసుకెళ్లారు కుటుంబ సభ్యులు. అయితే మార్గమధ్యంలోనే రోశయ్య తుదిశ్వాస విడిచారు. కాంగ్రెస్‌లో కీలక నేతగా ఎదిగిన ఆయన.. దాదాపు ఆరు దశాబ్దాల పాటు రాజకీయాల్లో ఉన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు సీఎంగానే కాకుండా తమిళనాడు, కర్నాటకకు గవర్నర్‌గా పని చేశారు. రోశయ్య 1933, జూలై 4న గుంటూరు జిల్లా వేమూరు గ్రామంలో జన్మించారు. హిందూ కళాశాలలో కామర్స్‌లో పట్టా పొందారు. కాంగ్రెస్ నుంచి 1968, 1974, 1980లలో శాసనమండలి సభ్యుడిగా ఎన్నికయ్యారు. తొలిసారిగా మర్రి చెన్నారెడ్డి ప్రభుత్వంలో రవాణాశాఖ మంత్రిగా పనిచేసారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి మండలిలో సుదీర్ఘకాలం పనిచేసిన అనుభవమున్న రోశయ్య.. 2009 సెప్టెంబర్ 3 నుండి 2010 నవంబరు 24 వరకు ముఖ్యమంత్రిగా బాధ్యతలునిర్వహించారు. 2011 ఆగస్టు 31 నుంచి 2016 ఆగస్టు 30 వరకూ తమిళనాడు గవర్నరుగా సేవలందించారు. రోశయ్య ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు, కర్షక నాయకుడు ఎన్జీరంగా శిష్యుడు. నిడుబ్రోలులోని రామానీడు రైతాంగ విద్యాలయంలో సహచరుడు తిమ్మారెడ్డితో పాటు రాజకీయ పాఠాలు నేర్చుకున్నారు. 1979లో టంగుటూరి అంజయ్య ప్రభుత్వంలో రవాణ, గృహనిర్మాణం, వాణిజ్య పన్నుల శాఖలు, 1982లో కోట్ల విజయ భాస్కరరెడ్డి ప్రభుత్వంలో హోం శాఖ, 1989లో మర్రి చెన్నారెడ్డి ప్రభుత్వంలో ఆర్థిక,రవాణ, విద్యుత్తు శాఖలు, 1991లో నేదురుమల్లి జనార్ధనరెడ్డి ప్రభుత్వంలో ఆర్థిక, ఆరోగ్య, విద్య, విద్యుత్తు శాఖలు, 1992లో కోట్ల విజయభాస్కర రెడ్డి ప్రభుత్వంలో ఆర్థిక, ఆరోగ్య, విద్య, విద్యుత్తు శాఖలకు మంత్రిగా పనిచేసారు. 2004, 2009లో వై.యస్ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. రాష్ట్ర బడ్జెట్ ను 15 సార్లు శాసనసభలో ప్రవేశపెట్టారు. ఇందులో చివరి ఏడు సార్లు వరుసగా ప్రవేశపెట్టడం విశేషం. 1995–97 మధ్యకాలంలో ఏపీసీసీ అధ్యక్షుడిగా పనిచేశారు. 1998లో నరసరావుపేట నియోజకవర్గం నుండి లోక్సభకు ఎన్నికయ్యారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## దళిత బంధు.. గల్లంతైందా?

జనగామ, తొలివెలుగు:

తెలంగాణలో బీజేపీఅధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు ఆపార్టీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్. జనగామ జిల్లా పెంబర్తిలో బీజేపీ శిక్షణా శిబిరం కార్యక్రమం జరిగింది. ఇందులో పాల్గొని కేసీఆర్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ.. బీజేపీ బలోపేతానికి ఎలా ముందుకు వెళ్లాలో కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. “రెండుసీట్లు ఉన్న బీజేపీ 303 సీట్లకు ఎలా వచ్చింది. తెలంగాణలోకూడావస్తుంది’అని అన్నారు. హుజూరాబాద్లో అహంకారం మీద దెబ్బకొడితే కేసీఆర్ దిమ్మ తిరిగిందన్నారు ఈటల. దళిత బంధు ఏమైంది.. ఎప్పుడిస్తారని నిలదీశారు. అసెంబ్లీలో పార్టీలను విలీనం చేసుకొని, ఒక జాతీయ పార్టీకి వెలకట్టి ప్రజాస్వామ్యాన్నిఅపహాస్యంచేశారని మండిపడ్డారు. రాష్ట్రం చల్లగా ఉండాలంటే బీజేపీ అధికారంలోకి రావాలన్నారు. కేంద్రం సహకారంతో తెలంగాణ అభివృద్ధి చెందుతుందని చెప్పారు ఈటల.



**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## రాహుల్ ఫోన్.. దిగ్భ్రాంతి





హైదరాబాద్,తొలివెలుగు: మాజీ ముఖ్యమంత్రి రోశయ్య మృతిపై పార్టీలకు అతీతంగాప్రతి రాజకీయ నాయకుడు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నారు. రోశయ్యతోఉన్న అనుబంధం గురించి పంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే రోశయ్య కుమారుడు శివతోమాట్లాడి సంతాపం వ్యక్తం చేశారు ఏఐసీసీ మాజీఅధ్యక్షులు రాహుల్‌గాంధీ. కేవీపీ రామచందర్ రావ్‌తో కూడా ఫోన్‌లో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి రోశయ్యకు ఉన్న అనుబంధాన్ని గురించి రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు. రోశయ్యఆత్మకుశాంతి కలగాలని కోరుకుంటూ ఆయన

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## అధికారిక లాంఛనాలతో ..!

హైదరాబాద్,తొలివెలుగు:మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంచనాలతో జరపాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఈమేరకు రంగారెడ్డి,హైదరాబాద్ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలుజారీచేశారు. నేడుమహాప్రస్థానంలో అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలుజరగనున్నాయి. అలాగేమూడురోజుల పాటు సంతాప దినాలుపాటించాలని నిర్ణయంతీసుకుందితెలంగాణ సర్కారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఒమిక్రాన్ దడ

ఢిల్లీ, తొలివెలుగు: దేశంలో ఒమిక్రాన్ కేసుల లెక్క పెరిగింది. ఇప్పటికే కర్నాటకలో రెండు, గుజరాత్‌లో ఓ కేసు నమోదు కాగా.. తాజాగా మహారాష్ట్రలో ఓవ్యక్తికి కొత్త వేరియంట్ పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. దక్షిణాఫ్రికా నుంచి దుబాయ్,ఢిల్లీ మీదుగా ముంబై వచ్చిన వ్యక్తిని ఆసుపత్రిలో చేర్పించారు అధికారులు. అతడితో కాంటాక్ట్ అయిన వారిని గుర్తించే పనిలో ఉన్నారు. తాజాకేసుతో ఇప్పటి దాకా నలుగురు ఒమిక్రాన్ బారిన పడినట్లు కన్ఫామ్ అయింది.





**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## చిట్టచివరికి మాత్రమే కోర్టుకు!





హైదరాబాద్, తొలివెలుగు: మహాభారతంలో మధ్యవర్తిత్వం, సంప్రదింపులతో చాలా సమస్యలు పరిష్కారం అయ్యాయని చెప్పారు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీరమణ. హైదరాబాద్‌లో రూపు దిద్దు కుంటున్న అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ కేంద్రంసన్నాహక సదస్సులో ఆయన పాల్గొన్నారు. కోర్టులకు వచ్చేముందే మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలను పరిష్కారం చేసుకోవచ్చని సూచించారు. ముఖ్యంగా ఆస్తుల పంపకాలను కుటుంబసభ్యులు సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. ఈనెల 18న ఐఏఎంసీ ప్రారంభం అవుతుందని చెప్పారు ఎన్వీ రమణ. పెండింగ్ కేసుల సత్వర విచారణ జరగాలని.. ఎవరైనా కోర్టుకు రావడం ఆఖరిప్రత్యామ్నాయంకావాలని అభిప్రాయపడ్డారు. ఏళ్ల తరబడి కోర్టులచుట్టూ తిరగడంవల్ల కాలయాపన జరుగు తుందని.. అంతర్జాతీయ ఆర్బిట్రేషన్ కేంద్రంతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్‌ను ఐఏఎంసీ ఏర్పాటు కోసం ఎంపిక చేసుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయన్నారు సీజేఐ. ఇక్కడ ఫార్మా,

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# దస్ కా దమ్

## కివీస్ స్పిన్నర్ మాయాజాలం





ముంబై, తొలివెలుగు:

న్యూజిలాండ్ స్పిన్నర్ అజాజ్ పటేల్ చరిత్ర సృష్టించాడు. ఒక ఇన్నింగ్స్లో పదికి పదివికెట్లు తీసిన మూడో బౌలర్‌గా రికార్డు నెలకొల్పాడు. ముంబై టెస్టు తొలి ఇన్నింగ్స్లో టీమిండియా 325 పరుగులకు ఆలౌట్ అయింది. అన్ని వికెట్లు అజాజ్ పటేలే తీశాడు. మొత్తం 47.5 ఓవర్లు బౌలింగ్ వేసి 119 పరుగులిచ్చి పది వికెట్లు పడగొట్టాడు. గతంలో జిమ్ లేకర్, అనిల్ కుంబ్లే ఈ పది వికెట్ల ఫీట్ సాధించారు. 1956లో జరిగిన టెస్టులో ఆస్ట్రేలియాపై పది వికెట్లు తీశాడు లేకర్. అలాగే 1999లో భారత స్పిన్నర్ అనిల్ కుంబ్లే పాకిస్తాన్‌పై ఈ ఘనత

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ముప్పు పొంచే ఉంది..!



విశాఖ,తొలివెలుగు: భారీగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం తీరం వైపు పయనిస్తోందని... దీంతో ఒడిశా,ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్ లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. అక్కడక్కడ భారీ నుంచి అతిభారీవర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్టు వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

తొలి వెలుగు

ఆదివారం, 05 డిసెంబర్ 2021

## కారు లారీ ఢీ.. ఎగసిపడ్డ మంటలు

హైదరాబాద్,తొలివెలుగు: పెద్ద అంబర్ పేట్ ఔటర్ రింగ్ రోడ్డుపై ఓ కారు లారీ దగ్ధం అయ్యాయి.ఆగి ఉన్నలారీని కారు ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది.శంషాబాద్ నుండి ఘట్కేసర్ వెళుతుండగా ప్రమాదం చోటుచేసుకుంది.కారు డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్టు తెలుస్తోంది. ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేసేటప్పటికే..కారు పూర్తిగా దగ్ధం కాగా లారీ పాక్షికంగా దగ్ధం అయింది.కారు డ్రైవర్ కు తీవ్రగాయాలుకాగాహాస్పిటల్కితరలించారు.డ్రైవర్ను ఈ.సి.ఐ.ఎల్ దమ్మాయిగూడాకి చెందిన మయూర్గా పోలీసులు గుర్తించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## సొమ్ము కేంద్రానిది.. సోకు రాష్ట్రానిది!

అమరావతి,తొలివెలుగు: ఏపీలోతుగ్లక్ పాలన సాగుతుందని కేంద్ర మంత్రి మురళీధరన్ విమర్శించారు.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.రాజ్యాంగంపైన ప్రమాణం చేసి ఒక మతాన్నిఎలా ప్రమోట్ చేస్తారని ప్రశ్నించారు. ఏపీలో సర్వమత సమ్మేళనం లేదన్న ఆయన..ఒకే మతం కోసం ప్రచారం జరుగుతోందని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ, టీడీపీ ఎంపీలు పార్లమెంట్లో ఎందుకు నిరసన తెలుపుతున్నారో అర్థం కావట్లేదని విమర్శించారు మురళీధరన్. ప్రధాని మోడీ మనియార్డర్ పంపితే జగన్ పోస్ట్ మాన్ లా పని చేస్తున్నారని సెటైర్లు వేశారు. పైగా తానే డబ్బులు ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. అన్ని విషయాలు తొందరలోనే బయటపెడతామని హెచ్చరించారు కేంద్రమంత్రి.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## రాజనీతిజ్ఞుడిని కోల్పోయాం

అమరావతి,తొలివెలుగు:మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య మరణం పట్ల సినీరాజకీయ ప్రముఖులు దిగ్భ్రాంతినివ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఏపీ మంత్రి బొత్స సత్యన్నారాయణ స్పందించారు.ఆయనమరణంతో తెలుగునేల ఒక గొప్ప రాజనీతిజ్ఞుడిని కోల్పోయిందని అన్నారు.అలాగేఆయన మంత్రివర్గంలో పనిచేసిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా మంత్రి బొత్స గుర్తుకు తెచ్చుకున్నారు. నిరాండబరుడు,నిగర్వి అయిన రోశయ్య గారు లేని లోటు తీర్చలేనిదని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధిస్తూ,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నానని అన్నారు బొత్స.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఆర్ధిక నిపుణుడిని కోల్పోయాం

మంగళగిరి,తొలివెలుగు: మాజీ సీఎం,గవర్నర్ రోశయ్య మృతి బాధాకరమన్నారు ఏపీ టీడీపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు. ఆయన మృతితో రాష్ట్రం ఒక ఆర్ధిక నిపుణుడిని కోల్పోయిందన్నారు. రోశయ్య ఏ పదవి చేపట్టినా ప్రజాసేవే పరమావధిగా పనిచేశారు.ఉమ్మడి రాష్ట్రానికి ఆర్ధికమంత్రిగా, ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలకు విశేష సేవలందించారని పేర్కొన్నారు.రోశయ్య అన్ని పార్టీల నాయకుల తోనూ ఎలాంటి విభేదాలకు తావులేకుండా స్నేహపూర్వకంగా మెలిగేవారని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియచేస్తున్నట్లు తెలిపారు. శాసనమండలి ప్రధాన ప్రతిపక్ష నేత యనమలరామకృష్ణుడు మాట్లాడుతూ రోశయ్య ఆర్ధిక మంత్రిగా అపార అనుభవం ఉన్న నాయకుడని అన్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## అజాత శత్రువు రోశయ్య

హైదరాబాద్,తొలివెలుగు: మాజీ సీఎం రోశయ్య మరణవార్త తీవ్రంగా బాధించిందన్నారు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో అజాతశత్రువుగా రోశయ్య వ్యవహరించారని నాలుగు దశాబ్దాల పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నవ్యక్తి రోశయ్య అని అన్నారు.జనసంఘ్‌లో శాసనమండలి సభ్యులుగా వి.రామారావు గారితో పాటు అందరికి రోశయ్య గారితో అనుబంధం ఉండేదని పార్టీలు వేరైనా కలిసి పనిచేయడం వారినైజంఅనిఅన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వివిధ హెూదాల్లో మంత్రిగాముఖ్యమంత్రిగా పనిచేశారు. రోశయ్య మృతిపట్ల వారికుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేస్తూ వారిఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అంటూ ప్రకటన విడుదల చేశారు కిషన్ రెడ్డి.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఓ శకం ముగిసింది : చిరంజీవి

హైదరాబాద్,తొలివెలుగు:రోశయ్య మృతి పట్ల మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియా వేదికగా స్పందించారు.ఆయన మరణం తీరని విషాదం అనిఅన్నారు చిరంజీవి.ఆయన రాజకీయాలలో భీష్మా చార్యుడు వంటి వారని ప్రజాజీవితంలో రోశయ్య గారు ఒక మహెూన్నత నేత అని చెప్పుకొచ్చారు.రాజకీయ విలువలు అత్యున్నత సంప్రదాయాలు కాపాడడంలో ఆయన ఓ రుషిలా సేవ చేశారన్నారు.వివాద రహితులుగా ప్రజల మన్ననలు పొందిన వ్యక్తి రోశయ్య గారని ఆయన కన్నుమూయడంతో రాజకీయాలలో ఒక శకం ముగిసిందని చెప్పుకొచ్చారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## పెళ్లి పేరుతో మోసం..!

హైదరాబాద్,తొలివెలుగు: ఆడవాళ్లకు జరుగుతున్న అన్యాయాలను రోజుకో చోట చూస్తూనే ఉన్నాం.రోజుకో వార్తా వింటూనే వస్తున్నాం. అదే తరహాలో మరో ఘటన హైదరాబాద్ లో వెలుగుచూసింది.ఓ పబ్‌లో పనిచేస్తున్నయువతిని అక్కడే పని చేస్తున్నవంట మనిషి పెళ్లి చేసుకుంటానని చెప్పి నమ్మించి మోసం చసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఒడిశా పూరి నగరానికి చెందిన బి.సత్యజిత్ బెహ్రా ఆ యువతిని ప్రేమిస్తున్నానని వెంటపడ్డాడు.అందుకు ఆమె ఒప్పుకోలేదు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఆమెను లొంగదీసుకున్నాడు. పెళ్లి చేసుకోవాలని యువతి కోరడంతో ముఖం చాటేశాడు. మరో యువతితో వివాహానికి సిద్ధం అయ్యాడు. విషయం తెలుసుకున్న బాధితురాలు జూబ్లీహిల్స్ పోలీసులను ఆశ్రయించింది.

# మాస్క్ మాకే.. జరిమానాలూ మాకే!





హైదరాబాద్, తొలివెలుగు: కొత్త వేరియంట్ ఒమిక్రాన్ వైరస్ ప్రపంచాన్ని గడగడలాడిస్తోంది.ప్రజలందరూ కోవిడ్ నిబంధనలు పాటించాలని ప్రభుత్వం ఆదేశించింది.ప్రజలేమో కానీ పాలకులు మాత్రం నిబంధనలు పాటించట్లేదు అనడానికి ఇదే నిదర్శనం.సికింద్రాబాద్ మెట్టుగూడలో బస్తి దవఖానను ప్రారంభించడానికి ముఖ్య అతిధిగా డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ వెళ్ళారు.ఒమిక్రాన్ నేపథ్యంలో తప్పనిసరిగామాస్కులు ధరించాలని..సామాజిక దూరం పాటించాలని ప్రభుత్వం ఆదేశించింది.మాస్క్ పెట్టుకోకుంటే వెయ్యి రూపాయలు జరిమానా కూడా విధించాలని ప్రభుత్వం ప్రకటించింది.కానీ ఆ ఆదేశాలు రూపొందించింది ప్రజలకు మాత్రమే..ప్రభుత్వ నేతలకు.. పాలకులకు కాదు అన్నట్టుగా ఉంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకుల తీరు చూస్తుంటే.ప్రారంభోత్సవానికి హాజరైన డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్.. ఏఎంహెచ్ఓ రవీందర్ గౌడ్ మాస్కులు పెట్టుకోకుండానే పాల్గొనడం

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

**మాస్క్ పెట్టుకోని నేతలు !**
**జనానికి ఫైన్లు.. మరి నేతలకు..!**
**తప్పుల నుంచి పాఠాలు నేర్చుకోరా?**
**మాస్క్ లైట్ తీస్కున్నపద్మారావు**
**బస్తీ దవాఖాన ఓపెనింగ్‌లో నో మాస్క్**

## టీకా వేసుకుంటేనే..!

చెన్నై,తొలివెలుగు:దేశంలో కొత్త వేరియంట్ కేసులు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి.ఈ క్రమంలో రాష్ట్రాలు ఆంక్షలను కఠినతరం చేస్తున్నాయి.బెంగళూరులో ఒమిక్రాన్ కలకలం తర్వాత కర్నాటక సర్కార్ అలర్ట్‌కాగా..పక్కనేఉన్న తమిళనాడుకూడా జాగ్రత్త పడుతోంది. మధురై జిల్లాలో కీలక ఆదేశాలు జారీ చేశారు అధికారులు. ఇకపై షాపింగ్ మాల్స్, కాంప్లెక్స్, బహిరంగ ప్రదేశాల్లో వ్యాక్సిన్ తీసుకోనివారు ప్రవేశించడానికి అనుమతి లేదని మధురై జిల్లా యంత్రాంగం ప్రకటించింది.కొత్తగా విధించిన ఆంక్షలు వచ్చే వారం నుంచి అమలులోకి వస్తాయని తెలిపింది. ఆంక్షలు అమల్లోకి

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## సేవ్ తాండూర్.. భగ్గుమన్నజనం

వికారాబాద్,తొలివెలుగు: వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలో పాడైపోయిన రోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు నిరసనకు దిగారు.సేవ్ తాండూర్ అనే నినాదంతో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యార్థులు, ప్రజలుభారీగాదీక్షలో పాల్గొన్నారు. నియోజకవర్గంలో రోడ్ల దుస్థితిని అధికారులెవరూ పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అధికార పార్టీలోని వర్గ విభేదాలతో నాయకులు తాండూర్ అభివృద్ధిని విస్మరించారని ఆరోపించారు ప్రజలు. రైల్వే ఓవర్ బ్రిడ్జి, మెడికల్ కళాశాల నిర్మాణం పనులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. తమకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చేంత వరకు దీక్షను విరమించేది లేదని స్పష్టం చేశారు. అయితే రెండు రోజుల క్రితమే దీక్షకు అనుమతి కావాలని పోలీసులకు వినతి పత్రం ఇచ్చినా వారు దానికి నిరాకరించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## గులాబీలకు సెగ!

మేడ్చల్,తొలివెలుగు: మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడా లో అధికార పార్టీ నాయకులకు అసమ్మతి సెగ తగిలింది.స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ హొతీరుపై కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మొత్తం 10మంది కౌన్సిలర్లు..మంత్రి మల్లారెడ్డి, చైర్ పర్సన్ ప్రణీత తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే కౌన్సిలర్లు అంత కలిసి రహస్యంగాశామీర్‌పేట్‌లోని ఒక రిసార్ట్‌లో దమ్మాయిగూడా మున్సిపల్ చైర్ పర్సన్‌ను దింపేందుకు మంతనాలు కూడా హొజరుపుతున్నట్లు తెలుస్తోంది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# కుప్పకూలిన కివీస్!



**అదరగొట్టిన అశ్విన్, సిరాజ్**

ముంబై, తొలివెలుగు:

మనోళ్లు కుమ్మేశారు.ముంబై టెస్టు ఫస్ట్ ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ ఆటగాళ్లకు చుక్కలు చూపించారు. కేవలం 62 పరుగులకే ఆలౌట్ చేసేశారు.మొదటిరోజు ఆట ముగిసే సమయానికి 221 పరుగులు చేసిన భారత జట్టు రెండురోజు 325 పరుగులు చేసి ఆలౌట్ అయింది.అన్నివికెట్లుఅజాజ్ పటేల్‌కే దక్కాయి.అనంతరం బ్యాటింగ్ కు దిగిన కివీస్ ఆటగాళ్లను భారత బౌలర్లు ఆడుకున్నారు.చాలా తక్కువ స్కోర్‌కే ఆలౌట్ చేశారు. కివీస్ ఆటగాళ్లు అందరూ కలిసి 28.1 ఓవర్లు ఆడి..62 పరుగులు మాత్రమే చేసి ఆలౌట్ అయ్యారు. అశ్విన్ 4 వికెట్లు పడగొట్టగా.. సిరాజ్ 3 వికెట్లు పడగొట్టాడు. అక్షర్ పటేల్‌కు 2, జయంత్ యాదవ్‌కు ఒక వికెట్ దక్కాయి. తర్వాత సెకెండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసింది టీమిండియా. భారత

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# ఆ శాసనం.. అతి పురాతనం!



భూపాలపల్లి,తొలివెలుగు:

పదకొండు వందల ఏళ్ల నాటి శాసనం ఒకటి పాండవుల గుట్టలో బయట పడింది.జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం పాండవుల గుట్టలో జరిపిన పరిశోధనలో ఈ శాసనం బయటపడ్డట్టు పురావస్తు శాస్త్రవేత్త శివనాగిరెడ్డి,యువ చరిత్రకారుడు అరవింద్ ఆర్య తెలిపారు. చారిత్రక ప్రాధాన్యమున్న తెలుగు-కన్నడ శాసనాన్ని కనుగొన్నట్టు వారు వివరించారు. లేబుల్ శాసనంలో శ్రీఉత్పత్తి పిడుగు అని రాసి ఉంది. ఈ లిపిని బట్టి ఇది 1100 ఏళ్ల నాటి రాష్ట్ర కూటుల కాలానికి చెందిందిగా నిర్ధారించారు. అదే గుట్టలో గొంతెమ్మ గుహ అని పిలిచే ప్రదేశంలో ఇలాంటి శాసనాన్నే1990లో కనుగొన్నారని

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# భూప్రక్షాళన.. వట్టిదేనా కేసీఆర్?

**ధరణి లోపాలు..జనానికి శాపాలు**
**రైతుగోడు పట్టని కేసీఆర్ సర్కార్**
**నిప్పులు చెరిగిన విజయశాంతి**
**ఇంకా ఎంతకాలం మభ్యపెడతారు?**
**దివాళా తీసిన కంపెనీ చేతుల్లో..!**






హైదరాబాద్,తొలివెలుగు:

రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన అంటూ తెలంగాణ సర్కారు తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌లోని లోపాలతో రాష్ట్రంలోని ప్రజలు..ముఖ్యంగా రైతులు గుండెలు బాదుకుంటున్నారని బీజేపీనేత విజయశాంతి అన్నారు.కానీఅంతకంటే షాకిచ్చే మరి కొన్నిఅంశాలు మీడియా కథనం ద్వారా తాజాగా బయటికొచ్చాయి.రాష్ట్ర సర్కారు దివాలాకోరు పనితీరును బయటపెట్టాయని మండిపడ్డారు.అదేమిటంటే..”తెలంగాణ రైతుల భూరికార్డుల నిర్వహణ వ్యవస్థ మొత్తాన్ని దివాళా బాటపట్టిన టెర్రాసిస్ అనే సాఫ్ట్‌వేర్ కంపెనీ చేతుల్లో కేసీఆర్ సర్కారు పెట్టింది.ఈ టెర్రాసిస్ గతంలో బ్యాంకులకు వేల కోట్ల అప్పులుఎగ్గొట్టినట్టు ఆరోపణలున్న ఐఎల్‌ఎఫ్ఎస్ చేతుల్లో ఉండేది. అయితే టెర్రాసిస్ లో సగానికి పైగా వాటాను ఫిలిప్పీన్స్‌కు చెందిన ఫాల్కన్ గ్రూప్‌కు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/